# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృశ్య మాధ్యమం ద్వారా సంభాషించారు.**
2. **కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును ప్రారంభిస్తారు.**
3. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం ఈ ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.**
4. **ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు' పథకాన్ని అమలు చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
5. **హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలిలో కొత్త సంస్థల ఏర్పాటు ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**

==========================

ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారతీయ వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శు క్లాతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న దృశ్య మాధ్యమం ద్వారా సంభాషించారు. శుభాంశు శుక్లాకు ప్రధానమంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. దేశం నుండి చాలా దూరంలో ఉన్నప్పటికీ భారతీయుల హృదయానికి దగ్గరగా ఉన్నారని న్నారు. మీ అంతరిక్ష యాత్ర భారత ప్రజలకు కొత్త ఉత్తేజాన్నిఇస్తుందని ప్రధానమంత్రి పేర్కొంటూ....

వాయిస్ ..27 సెకన్లు

అనంతరం శుభాంశు శుక్లా మాట్లాడుతూ, అంతరిక్ష యాత్రలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందని అన్నారు. అంతరిక్షం నుండి భారత దేశాన్ని చూసినపుడు ఎంతో గొప్పగా ఉందని శుక్లా తెలుపుతూ..

వాయిస్ 23 సెకన్లు

------------------------

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు తెలంగాణలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని కార్యాలయానికి చేరుకుని జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభిస్తారు. అనంతరం పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో పాల్గొంటారు. అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 123వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు' పథకాన్ని అమలు చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పథకం అమలుతో పెరిగే రద్దీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఏసీ బస్సులే ఉండాలని ఆదేశించారు. అలాగే, ప్రతీ బస్సుకు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్–జీపీఎస్ ను తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

---------------------------

భారత ఆహార సంస్థ –ఎఫ్‌సీఐ నిల్వ కేంద్రంకు వచ్చే బియ్యం నాణ్యతను పెంచడంతో పాటు, నిల్వ పరిమితి మరింత పెంచాలని నిర్ణయించామని ఎఫ్‌సీఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ లావు శ్రీ కృష్ణదేవరాయలు వెల్లడించారు. విజయవాడలో ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల శాఖతో సంయుక్తంగా నిన్న రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లావు శ్రీ కృష్ణదేవరాయలతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్..23 సెకన్లు

---------------------------

హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలిలో కొత్త సంస్థల ఏర్పాటు ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో పి.జనార్ధన్ రెడ్డి –పీజేఆర్‌పై వంతెనను ముఖ్యమంత్రి గత సాయంత్రం ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టామని ముఖ్యమంత్రి తెలుపుతూ,

వాయిస్.. 28 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని పురపాలక, నగరపాలక సంస్థల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు పెరగకుండా, డ్రైనేజీలు పొంగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మరో వైపు స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు ఈ-కామర్స్ వంటి ఆన్ లైన్ వేదికల ద్వారా మార్కెటింగ్ కల్పించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని నగరపాలక సంస్థల్లో వంద శాతం రక్షిత తాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖపై నిన్న సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం మంత్రి నారాయణ పాత్రికేయులతో మాట్లాడారు. అమృత్ పథకం నిధులకు అనుమతి వచ్చిందన్నారు. ఈ పథకానికి సంబంధించి మంచి నీటి పైప్ లైన్ల కోసం టెండర్లు పిలిచామని చెప్పారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ఇళ్లకు నేరుగా తాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితిపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి బి. శేఖర్ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...27 సెకన్లు

మరోవైపు.. తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో రానున్న 4 రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

======================